క్లుప్తంగా

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

రైల్వేకోడూరు : విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్‌శాఖ విజిలెన్స్ విభాగ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస బాబు హెచ్చరించారు. శుక్రవారం విద్యుత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించి మైసూరువారిపల్లెలోని 147 సర్వీసులను తనిఖీ చేశారు. అదనపు లోడు వాడుతున్న 7 సర్వీసులకు రూ.29వేలు, 6 సర్వీసులకు రూ.30 వేలు జరిమాన విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ రమేష్, డీఈఈ మధుసూదన్, డీఈ భాస్కర్‌రావు, ఏఈ మస్తాన్ వలి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంట పాత్రలు

ఓబులవారిపల్లె : మండలంలోని 72 పాఠశాలకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా స్టీల్ వంట పాత్రలను సరఫరా చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ సిబ్బంది జగనన్న గోరుముద్ద పాత్రలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్ఎం రాజు నాయక్ మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకం ద్వారా నాణ్యమైన పాత్రలను ప్రభుత్వం పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెంగ శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, ఎంఆర్సీ సిబ్బంది చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా ముక్కుపోగుల రమణ



రాయచోటి టౌన్ : రాయచోటి బీజేపీ కన్వీనర్‌గా ముక్కుపోగుల రమణను నియమిస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నుంచి శుక్రవారం నియమాక పత్రం అందినట్లు ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. రాయచోటిలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

మెనూ ప్రకారం భోజనం



హాజరుపట్టికను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ పీడీ

లక్కిరెడ్డిపల్లె : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీడీ ధనలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బాల సదనం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయంపై ఆరా తీశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణులు, చిన్నపిల్లలకు సకాలంలో అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండోలో ప్రతిభ

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరులో జరిగిన అండర్ – 19 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో ఎస్వీ కళాశాల విద్యార్థి అబ్దుల్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శ్రీనివాసులు శుక్రవారం విద్యార్థిని అభినందించారు. అలాగే జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

నేడు విగ్రహ ప్రతిష్ట

రామాపురం : మండలంలోని ఏకిలపల్లి గ్రామం కదిరివాండ్లపల్లె వీధిలో శుక్రవారం ఉదయం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత సమేత విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు, ప్రజలు తెలిపారు. ఉదయం అభిషేకాలు, పూజలు, విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి గ్రామంలోని అందరూ హాజరు కావాలని వారు కోరారు.

విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయికులు

రాయచోటి టౌన్ : అవుట్ సోర్సింగ్ ఉద్యోగులారా తరలిరండి.. మన ఐక్యతను చాటుకుందామంటూ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం రాయచోటి మెప్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసోసియేషన్ తరపున అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడామన్నారు. డిసెంబర్ 10వ తేదీ విజయవాడ గాంధీ నగర్ జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా చైర్మన్ చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, రామమోహన్‌రెడ్డి, నాగేంద్ర, శంకరయ్య, కాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందిస్తున్నాం

- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం
- రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



ఒంటిమిట్ట: సంక్షేమ వివరాలను తెలియజేస్తున్న ఎమ్మెల్యే మేడా



సిద్దవటం: బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

సిద్దవటం : రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని బొగ్గిడివారిపల్లె పంచాయతీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి బొగ్గిడివారిపల్లిలో సంక్షేమాభివృద్ధి పనులకు సంబంధించి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అంతే గాకుండా వైఎస్ఆర్‌సీపీ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హామీలిచ్చి మన అవసరాలను తీర్చేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఒక్కరే అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రతి గ్రామానికి రూ.20 కోట్లకు తగ్గకుండా ఖర్చు చేస్తున్న ఘనత జగన్‌కే సాధ్యమవుతుందన్నారు. గతంలో సచివాలయాలు లేనప్పుడు ఏదైనా తెలుసుకోవాలంటే కడపకు, లేదా మండలానికి వెళ్ళే పరిస్థితి ఉండేదన్నారు. నేడు గ్రామ సచివాలయాల్లోనే పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ పులిరామ్‌సింగ్, గ్రామ కార్యదర్శులు ప్రసాద్‌రెడ్డి, సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీవిద్య, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జగదీష్‌కుమార్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి, జవహర్‌బాషా, సంజీవరెడ్డి, సర్పంచ్‌లు చంద్రకళ, ఈశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కె.వి. సుబ్బయ్య, ఎల్లారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని వంటాటిపల్లి గ్రామంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రం, డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ నూతన భవనాలను శుక్రవారం ఎమ్మెల్యే మేడా ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని ఎస్. రాజంపేట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అంతే గాకుండా గ్రామంలో ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్‌లు విజయలక్ష్మి, శాలిని, ఎంపీటీసీ నాగిణి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆర్థికాభివృద్ధి చేయడమే సీఎం లక్ష్యం

ఒంటిమిట్ట : రాష్ట్రంలో ప్రజలు అభివృద్ధి చెందాలంటే నిర్మాణాలు చేస్తే అభివృద్ధి కాదని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, వారి కుటుంబ ఆర్థిక సమస్యలను పరిష్కరించుకునేలా చేస్తేనే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సాలాబాద్ సచివాలయంలో నిర్వహించిన జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి మేడా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు సాలాబాద్ గ్రామ వైఎస్సార్‌సీపీ నేతలు, మండల నాయకులు కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సచివాలయంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు చేకూరిన సంక్షేమ లబ్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. అలాగే సాలాబాద్ సచివాలయం సమీపంలోనే వైఎస్సార్‌సీపీ జెండాను వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఎగురవేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, దున్నూతల రఘురాం రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ రఫీ, సర్పంచ్ స్వర్ణలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

రాజంపేట రూరల్ : సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా ఎస్ఆర్‌వి కేకే రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల పరిధిలోని పెద్దకారంపల్లి దళితవాడలో మన్నూరు రామలక్ష్మమ్మ, నారాయణరెడ్డి ట్రస్ట్ సహకారంతో శ్రీ సీతారాముల దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. అందులో భాగంగా వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు చేసి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దళితవాడలో దేవాలయం నిర్మించే అవకాశం తమకు రావడం తమ పూర్వజన్మ సుకృతమని ఎస్ఆర్‌వి కేకే రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో మన్నూరు సుబ్బారెడ్డి, మన్నూరు సుభోద్‌రెడ్డి, గీతాంజలి, శోభా, ఎంపీటీసీ ఎ.వరదరాజు, కె.శివరామిరెడ్డి, జి.వెంకట సుబ్బయ్య, ఎస్.ఓబులు, కె.నరసింహులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, మున్సిపల్ చైర్మన్ పోలా

అభివృద్ధి ప్రదాత సీఎం వైఎస్ జగన్



రాజంపేట రూరల్: జగనన్న కిట్‌ను ఇస్తున్న ఆకేపాటి



రాయచోటి అర్బన్: మాట్లాడుతున్న రహిమాన్

ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి

రాజంపేట రూరల్ : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న అభివృద్ధి ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని కూచివారిపల్లి పంచాయతీలోని గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం వేడుకగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి ముందుగా పంచాయతీ అభివృద్ధికి కేటాయించిన నిధుల పట్టికను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరి సంక్షేమం కోరి వారికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనం అండగా ఉందామని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రజలకు జగనన్న కిట్‌లను అందజేశారు. తరువాత వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు రమేష్‌నాయుడు, నవీన్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు పొల్లినేని రామ్మోహన్‌నాయుడు, జేవీ కృష్ణారావు, గంగిరెడ్డి, మురళీరెడ్డి, పెంచలయ్య, ఎస్ జాకీర్, పెంచలయ్య, ఉదయకుమార్‌రెడ్డి, ఆర్.బాలాజీ, కోదండ, కె.కిషోర్‌కుమార్, కిషోర్‌కుమార్, రాఘవ, ఎంపీటీసీ రమణమ్మ పాల్గొన్నారు.

7వ సచివాలయం పరిధిలో..

స్థానిక ఆర్ఎస్ రోడ్‌లోని 7వ సచివాలయ ఆవరణలో శుక్రవారం ఘనంగా ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దండు గోపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని మతాల, కులాల వారికి అండగా ఉంటూ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని కొనియాడారు.

జగనన్న ప్రభుత్వంలోనే సామాజికాభివృద్ధి

రాయచోటి అర్బన్ : జగనన్న ప్రభుత్వంలో సామాజికాభివృద్ధి సాధ్యమైందని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 8,9,10 వార్డుల పరిధిలో వైస్ చైర్మన్ రహిమాన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, కౌన్సిలర్‌లు గౌస్‌ఖాన్, కొలిమి చాన్‌బాషా, మైమున్నీసా, మున్సిపల్ డీఈ సుధాకర్‌నాయక్, దూదేకుల సంఘం నేత పాలగిరి మౌలాతో పాటు వైఎస్ఆర్‌సీపీ నేతలు, వలంటీర్లు, సచివాలయం కార్యదర్శులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

'దిశ' మహిళలకు శ్రీరామరక్ష

ఒంటిమిట్ట : దిశ యాప్ ఆపద సమయాల్లో మహిళలకు శ్రీరామ రక్షలా ఉపయోగపడుతుందని ఒంటిమిట్ట ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. శుక్రవారం ఒంటిమిట్ట మండలంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు దిశ యాప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న మహిళ పోలీసులు, పోలీసు సిబ్బందితో సహా ఎస్ఐ మధుసూదన్‌రావు మహిళలకు వారి సెల్ ఫోన్లలో దిశ యాప్ డౌన్‌లోడ్ చేయించి యాప్‌ను ఎలా వాడాలో తెలియజేశారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట పోలీసు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

అయ్యప్పకు పడిపూజ



పూజల్లో పాల్గొన్న భక్తులు, మాలధారులు

రాజంపేట రూరల్ : కేరళ రాష్ట్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో మండలపూజ ప్రారంభం సందర్భంగా పట్టణ శివారులోని అయ్యప్పస్వామి దేవస్థానంలో గురువారం రాత్రి వైభవంగా 18 పడికట్లకు పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త తుమ్మలపెంట పాలప్రకాష్, ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్తీక మాసంను పురస్కరించుకుని ఆలయంలో చేపట్టిన ప్రత్యేక పూజల్లో అయ్యప్ప స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. మండల పూజా మహోత్సవం సందర్భంగా రాత్రి స్వామి వారికి నిర్వహించిన పడిపూజలో మాలధారులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయ గురుస్వాములు కె.సత్యనారాయణస్వామి, కె.నాగరాజు, పురోహితుల బృందంతో కలిసి ప్రతిపడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం, రాత్రి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

'కృష్ణా' గెజిట్‌ను వెనక్కు తీసుకోవాలి

చిట్వేలి : రాష్ట్రానికి అన్యాయం చేసే కృష్ణా గెజిట్‌ను కేంద్రం వెనక్కు తీసుకోవాలని జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు మలిశెట్టి రాహుల్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటరాజుపల్లిలో విజయవాడలో జరిగే దీక్షకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. రాహుల్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికలలో బీజేపీ రాజకీయ లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో రాష్ట్రాల మధ్య నీటి జగడాలకు కారణమయ్యేలా కేంద్ర నిర్ణయం ఉందన్నారు. దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కేంద్రం గెజిట్‌తో రాయలసీమ ఎడారిగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20, 21వ తేదీలలో విజయవాడలో జరిగే 30 గంటల దీక్షను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

'జగనన్నకు చెబుదాం'లో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లు



స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జేసీ అహ్మద్ ఖాన్

లక్కిరెడ్డిపల్లి : సమస్యల పరిష్కానికి మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లు అన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లెలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జగనన్నకు చెబుదాం మండలస్థాయి స్పందన కార్యక్రమానికి ఎమ్మెల్యే, జేసీలు హాజరయ్యారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నియోజకవర్గంలో మూడు మండలాలలో పూర్తయ్యిందన్నారు. చుక్కల భూములకు హక్కులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అసైన్‌మెంట్ కమిటీల మొదటి విడత పూర్తయ్యిందని, రెండో విడత కూడా త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యలకు పరిష్కారించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ ఉద్దేశమన్నారు. వర్షాభావ పరిస్థితులు వల్ల కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, పంటలు దెబ్బతిన్నాయని ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం అందేలా చూడాలని వ్యవసాయశాఖ అధికారులకు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. మండలంలో అర్హులైన రైతులకు సంబంధించిన డీకేటీ భూములు, డాటెడ్ ల్యాండ్, 20 సంవత్సరాలు రైతులు అనుభవంలో ఉన్న డీకేటీ పట్టాలు ఉన్న వారికి ప్రభుత్వం అసైన్ నుంచి తొలగించే గొప్ప కార్యక్రమం చేపడుతోందన్నారు. అలాంటి రైతుల వివరాలను డిసెంబర్ 10లోపు పూర్తి చేయాలని వీఆర్‌ఓలకు సూచించారు. రైతుల విషయంలో ఎక్కడ కూడా లంచం అనే మాట వినపడకూడదని రెవెన్యూ సిబ్బందిని ఆయన హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపడుతుందని, లక్కిరెడ్డిపల్లిలో రైతుల భూముల సమస్యలు ఉన్నట్లు తమ వద్దకు వచ్చిందని, మరొక రోజు ప్రత్యేకంగా లక్కిరెడ్డిపల్లెలో క్యాంపు ఏర్పాటు చేసి రైతుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపేందుకు తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. మండల వ్యాప్తంగా 62 ఫిర్యాదులు వచ్చాయని, వచ్చిన ఫిర్యాదులు వారివారి కార్యాలయాలకు చేర్చి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండలస్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించండి

రాజంపేట రూరల్ : డివిజన్ పరిధిలోని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ ఈఈని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డివిజన్ కమిటీ ప్రతినిధులు కోరారు. స్థానిక డివిజనల్ విద్యుత్‌శాఖ కార్యాలయంలో శుక్రవారం యూఈసీడబ్ల్యూయూ ప్రతినిధులు విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీపీఆర్ కండ్రిక, హెచ్.చెర్లోపల్లి, ఆకేపాడు, రాజంపేట సౌత్, నార్త్, ఎస్ఆర్ పురం, ఎస్ఆర్ పాళెం, సబ్ స్టేషన్‌ల ఉద్యోగులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల్లో జాప్యం జరిగిందన్నారు. పలు సబ్‌స్టేషన్‌లలో లైటింగ్, నీటి సౌకర్యం లేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. కొత్తగా వచ్చిన కాంట్రాక్ట కార్మికులందరికి ఈపీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో డి.సుధాకర్, పి.బాలకృష్ణ, సి.రవికుమార్, ఆర్.సురేంద్ర, ట్రెజరర్ జి.చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేయండి

ఓబులవారిపల్లె : ఏపీఎండీసీలో పనిచేస్తున్న కార్మికులకు యాజమన్యం న్యాయం చేయాలని వర్కర్స్ యూనియన్ నాయకులు సీహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి ఏపీఎండీసీ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారం కాని ఉద్యోగుల పర్మినెంట్ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దయతో ఆగస్టులో ఇచ్చిన జీఓ నెంబర్ 78 కారణంగా సంస్థలో పద్దెనిమిది సంవత్సరాలు పనిచేస్తున్న 27 మంది అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేశారన్నారు. యాజమన్యం కార్మికులకు అనుకూలంగా న్యాయం చేయకుండా వేరే బ్రాంచ్‌లకు పంపించడం, అసిస్టెంట్ మేనేజర్‌లుగా వివిధ హోదాల్లో ఉద్యోగం చేస్తున్న వారికి వారి స్కేల్ తగ్గించి అన్యాయం చేశారని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేక విధానలు అమలు చేయడం పట్ల ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు డి.శ్రీనివాసరావు, నాగిరెడ్డి, దీప్తి, కార్మిక సంఘల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట



క్రీడాకారులతో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కె.బుడుగుంటపల్లె పంచాయతీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్రస్థాయిలో జరుగుతున్న 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ – 19 బాయ్స్ అండ్ గరల్స్ బేస్‌బాల్, టోర్నమెంట్‌ను కొరముట్ల ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో సత్తా చూపించే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అండర్ – 19 గేమ్స్ బేస్‌బాల్ క్రీడా పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, ముప్పాల హేమనవర్మ, సుధాకర్‌రాజు, సర్పంచ్ చంద్రశేఖర్, పీఈటీ శారద, భరత్‌కుమార్‌రెడ్డి, రక్కాసి చెంగల్‌రెడ్డి, విజయప్రసాద్‌రెడ్డి, అరుణ, సుబ్బరాజు, నీలకంట, క్రీడాకారులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి పనుల పరిశీలన

రైల్వేకోడూరు అర్బన్ : మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంతో 26 గ్రామాల సమస్యలతో పాటు 2 వేల మంది విద్యార్థులకు, పరిశ్రమలకు సమస్యలు తీరనున్నాయని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం రైల్వే అండర్ బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు. ఎన్నో సంవత్సరాలుగా కలగా మిగిలిన రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మొదలుపెట్టడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పనులు వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా రూ11 కోట్లతో నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, హేమనవర్మ, భరత్ కుమార్‌రెడ్డి, సుధాకర్‌రాజు, సర్పంచ్ చంద్రశేఖర్, మల్లికార్జున పాల్గొన్నారు.

ఆధునిక వైద్యసేవలు పేదలకు చేరువ కావాలి

రైల్వేకోడూరు : పట్టణంలోని చిట్వేలి రోడ్డులో నూతన అత్యాధునిక వైద్య సదుపాయాలతో వైకోట సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య తమ్ముడు డాక్టర్ మల్లెం బాబుయాదవ్ ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి శుక్రవారం ముఖ్య అతిథులుగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డిలు హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో హాస్పిటల్‌ను ప్రారంభించారు.

అనిమల్ హెల్త్ కార్డులతో ప్రయోజనం

చిట్వేలి : అనిమల్ హెల్త్ కార్డులతో రైతులకు, కాపరులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చిట్వేలి ప్రాంతీయ పశు వైద్యశాల ఏడీ శేడీ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం పెనగలూరు మండలం కాశర్లవారిపల్లి పశువైద్యశాల పరిధిలోని లక్ష్మీపురం, చిట్వేలి మండలం తిమ్మాయపాలెం, మార్గోపల్లి పంచాయతీలోని అనిమల్ హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ప్రారంభమైన హెల్త్ కార్డుల పంపిణీ ఉంటుందన్నారు. నూటికి నూరు శాతం హెల్త్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సంచార పశువైద్య సేవ వైద్యులు కృష్ణేద్, ఎల్ఎస్ఏ మణి, ఏహెచ్ఏ సతీష్, పశువైద్యులు వేదవతి, ప్రాంతీయ పశువైద్యశాల డీఈ నాయక్, గోపాలమిత్రలు పెంచలయ్య, నరసింహులు, శివప్రసాద్, వెంకటసుబ్బయ్య, ఇమామ్, పైలెట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని పలు ఆలయాలలో నాగుల చవితిని మహిళలు ఘనంగా నిర్వహించారు. రంగనాయకుల పేటలోని నాగుల పుట్ట వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. నాగదేవతకు మొక్కులు తీర్చుకున్నారు.

నందలూరు (రాజంపేట) : కార్తీక మాసం నాగుల చవితిని పురస్కరించుకొని మండలంలోని పుట్టల వద్దకు భక్తులు వెళ్లి నాగదేవతకు భక్తి శ్రద్ధలతో శుక్రవారం పూజలు జరిపారు. ఆరవపల్లె క్రీడా మైదానం, ఆర్అండ్‌బీ అతిథి గృహం, ఎన్టీఆర్ నగర్, సౌమ్యనాథ స్వామి ఆలయంతోపాటు వివిధ ప్రాంతాలలో వెలసిన పుట్టల వద్ద భక్తుల రద్దీ కనిపించింది.

సరస్వతీ నిలయాలు గ్రంథాలయాలు



పుల్లంపేట: గ్రంథాలయం ఉపయోగాలను విద్యార్థులకు వివరిస్తున్న వరదారెడ్డి



రాయచోటి అర్బన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : విజ్ఞానాన్ని పంచే భాండాగారాలు గ్రంథాలయాలు అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని డైట్ సభా భవనంలో జరిగిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉషారాణి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాతో కలసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దే సరస్వతి నిలయాలు గ్రంథాలయాలు అన్నారు. ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందింపజేసుకుని ఉన్నత శిఖరాలకు చేరిన వారెందరో ఉన్నారన్నారు. పుస్తకపఠనంతో వచ్చే జ్ఞానం ఎక్కడా దొరకదన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామంటూ చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉషారాణి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి లక్ష్యాలను సాధించాలన్నారు. చిరిగిన చొక్కా వేసుకో కాని కొత్త పుస్తకం కొనుక్కో అంటూ కందుకూరి వీరేశలింగం చెప్పిన మాటను ప్రతిఒక్కరూ అనుసరించాలన్నారు. ఈ నెల 14 నుంచి జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలకు 20వతేదీన బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయు నేత శ్రీనివాసరాజు, వాల్మీకి సంఘం నేత బుజ్జిబాబు, డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ అజయ్‌బాబు, హెచ్ఎం నరసింహారెడ్డితో పాటు పలువురు లైబ్రరియన్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

రైల్వేకోడూరు : రైల్వేకోడూరు గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని విద్యార్థులకు శుక్రవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రముఖ కవులు బి.రాజగోపాల్ విద్యార్థులకు మంచి రచనల గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ వాసుదేవ, మన్యం సుబ్రమణ్యం, మందపాటి శంకరయ్య, తిరుపాల్ పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండలంలోని శ్రీ బీవీ శేషయ్య ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు వరదారెడ్డి విద్యార్థులకు గ్రంథాలయాల వలన ఉపయోగాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు విద్యార్థులకు సాహిత్య విజ్ఞానం పొందేందుకు ఉపయోగపడతాయన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు గ్రంథాలయాన్ని సందర్శించి అవసరమైన పుస్తకాలు తెచ్చుకొని పోటీ పరీక్షలకు పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొత్తమాధవరం శాఖ గ్రంథాలయం పరిధిలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కొత్తమాధవరం జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం నాగలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ సుధాకర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.